G V S M GOVERNMENT DEGREE COLLEGE
ULAVAPADU- 523 292,PRAKASAM Dist. A. P.

Accredited by NAAC with *C* Grade.
(Affiliated to Acharya Nagarjuna University)

## VISION

The college was established with a vision to provide quality education to the rural marginal and downtrodden sections of the society among whom the college is located and to mould the students into well-meaning and useful citizens while including in them secular and socialist values.

| Editorial Board | Month: July. Year: 2022. Vol: I Issue: 7 | |
|---|---|---|
| 1. Sri. Y. Sudhakar Babu<br>Lect. in Telugu.<br>2. Ms. S. Haritha<br>Lect. in Commerce<br>3. Dr. Ch. Manikya Rao<br>Lect. in Mathematics<br>4. Dr. M. Babu Rao<br>Lect. in Economics<br>5. Ms. G.Vijaya Lakshmi<br>Lect. in English(Contract) | **Content** | **Page No:** |
| | 1. Staff Achievements<br>(Awards and Achievements) | 06 |
| | 2. Students Achievements<br>(Awards and Achievements) | Nil |
| From Principal's Desk<br>( Brief Overview of all events) | 3. Community Corner<br>(Extension and Outreach Activities) | Community Service Project - 1 |
| | 4. News from Departments<br>(Departmental Activities) | 03 |
| | 5. Alumni Corner | Registration Completed |
| | 6. Sports and Cultural Corner | Nil |
| | 7. Research and Capacity Building Programmes ( MoUs, Trainings organized by the Institution, HVPE Activities) | Nil |
| | 8. Upcoming Events | Nil |
| | 9. Any other Important and Relevant Information related to the Institution like donations by Philanthropists, Community etc. | Alumni Association Registration completed on |
| | 10. Press Clippings | 7 |

# AT A GLANCE


| S. No | Date | Name of the Event | Page No. |
| --- | --- | --- | --- |
| 1 | 04-07-2022 | Alluri Seetharama Raju Birth Anneversery | 2 |
| 2 | 06-07-2022 to 10-07-2022 | FIP at ANU | 2 |
| 3 | 11-07-2022 | World Population Day | 4 |
| 4 | 12-07-2022 | World Paper Bag Day | 4 |
| 5 | 21-07-2022 | Alumni Certificate Registration Certficate | 4 |
| 6 | 21-07-2022 | Covid-19, Booster dose vaccination camp at GDC Ulavapadu. | 5 |
| 7 | 21-07-2022 | Dr. C M Rao Orientation class at BCAS | 5 |
| 8 | 21-07-2022 | ICT Course by English Department | 5 |
| 9 | 22-07-2022 | Received Alumni Registration Certificate | 5 |
| 10 | 27-07-2022 | Khargil War Diwas | 6 |
| 11 | 27-07-2022 to 31-07-2022 | FDP Programmes by CCE | 6 |
| 12 | 28-07-2022 | Bharat Ratna Dr. A.P.J Abdul Kalam Death Anniversary on 2807-2022 | 6 |
| 13 | ---- | Paper Clippings | |


## 1) Alluri Seetharama Raju :

| | |
|---|---|
| Alluri Seetharama Ramju 125th Birth Anniversary Celebrated on 04-07-2022 in our College. **Dr.G. Sudha Rani, Principal**, paying tribute to Seetharama Raju. This programme organized by Ch. Venkateswarlu, In charge, Dept. of History. Sri. G. Sai Suresh, Vice Principal, Teaching staff, Non teaching staff and students participated in this programme. |   |

## 2. FACULTY MEMBERS PARTICIPATED 5 DAY INDUCTION PROGRAMME.

| | |
|---|---|
| a) **Smt. S. Haritha, Lecturer in Commerce** has Participated 5 Day Residential Faculty Induction Programme held at Acharya Nagarjuna University from 06-07-2022 to 10-07-2022. | b) **B. Trinadh, Lecturer in Physics** has Participated 5 Day Residential Faculty Induction Programme held at Acharya Nagarjuna University from 06-07-2022 to 10-07-2022. |

## 3. WORLD POPULATION DAY:

| | |
|---|---|
| On 11th July we conducted Day in our college. ***Dr. G. Sudha Rani***, Principal presided over the function. Department of Economic organized this programme. | <br>**Dr. M. Babu Rao, Dept. of Economics** |

## 4. WORLD PAPER BAG DAY:

| | |
|---|---|
| On 12th July we conducted World Paper Bag Day. Dr. G.Sudha Rani, Principal presided over the function. Department of Chemistry organized this programme. | <br>**Dr. D. Sujatha, Dept. of Chemistry** |

## 5. Awareness Programma on COVID 19:

On our college, the area hospital staff conducted awareness programme

on 21st July. **Dr. G. Sudha Rani, Principal**, Teaching staff, Non-teaching staff and students participated in this programme.

## 6. Orientation Programme:

| | |
|---|---|
| **Dr. Ch. Manikya Rao**,<br>Lecturer in Mathematics has been given Orientation class on LMS-IIC Internship at Bapatla College of Arts & Sciences, Bapatla on 21-07-2022 |  |

‘

**7. Alumni :** On 22nd July our college, “ALUMNI REGISTRATION CERTIFICATE RECEIVED” from the register office.

## 8. KARGIL VIJAY DIWAS:

| | |
|---|---|
| On 26th July we conducted Kargil Vijay Diwas in our college. Dr. G. **Sudha Rani, Principal** briefly explained about Kargil diwas. |  |

కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులర్పించిన జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళా

ఉలవపాడు, జులై 26, ప్రభాతవార్త
మండల కేంద్రమైన ఉలవపాడులోని జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల ప్రి
డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని మంగళవారం
నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1999 మే నెలలో జరిగిన కార్గిల్ యుద్ధం
60 రోజుల పాటు జరిగిందని, పాకిస్తాన్ ముష్కరులను అంతమొందించే క్రమంలో దాదా
నుండి సైనికులు అమరులయ్యారని ఆమె తెలిపారు. మన దేశ రక్షణ కోసం అమరులైన
త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని విద్యార్థి, విద్యార్థినులకు ఆమె తెలిపారు. ఈ కార్య
అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నా

## 9. A.P.J ABDULKALAM DEATH ANNIVERSARY:

| | |
|---|---|
| On 26th July we conducted Kargil Vijay Diwas in our college. Dr. G. **Sudha Rani, Principal** briefly explained about Kargil diwas. | |

**10.** Smt. G. Vijaya Lakshmi, Lecturer in English.

Smt. G. Vijaya Lakshmi, Lecturer in English participated CCE conduceted 5 day Training Programme for Teachers for OCT (TOT on ICT) from 22-07-2022 to 26-07-2022.

**11.**

**1)** Dr. M. Babu Rao, Lecturer in Economics Participated CCE organized 5 day Teachers Training Programme on Survey and Reporting - Content Delivery and Assessment methods (TOT on Survey and Reporting) from 27-07-2022 to 31-07-2022 at GDC (W) Guntur.

2) Sri. A. Munisankara Swamy, Lecturer in Political Science participated 5 day Teachers Training Programme on Social Work - Content Delivery and Assessment methods (TOT on Social work ) from 27-07-2022 to 31-07-2022 organized by CCE in collaboration with SRR & CVR Govt. Degree College, Vijayawada.

**PAPER CLIPPINGS:**

1. **Alluri Seetha Ramraju:**





# జ్యోతి న్యూస్ డైలీ

జాతీయ తెలుగు దినపత్రిక

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు

ఉలవపాడు జ్యోతి న్యూస్ డైలీ : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా విప్లవ జ్యోతి, మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలుగుజాతి ముద్దు బిడ్డ శ్రీ అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు జి.వి.యస్.యం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడు నందు చరిత్ర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.యల్. సుధారాణి పాల్గొని అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను, త్యాగ నిరతిని కొనియాడారు. నేటి తరము వారు కూడా మన్యం వీరుని జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చరిత్ర శాఖ ఉపన్యాసకులు చాప్పర వెంకటేశ్వర్లు, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు కె. సుజాత, అర్థశాస్త్ర అధ్యాపకులు యం. బాలు రావు, వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు హరిత, ఆంగ్ల అధ్యాపకురాలు విజయలక్ష్మి, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు, నేషనల్ సర్వీస్ స్కీమ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 2. World Population Day:

# ప్రపంచ జనాభా దినోత్సవం







ఉలవపాడు జ్యోతి న్యూస్ డైలీ. మండల పరిధిలోని ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నేడు ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మి సుధారాణి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా వలన ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి జనాభా నియంత్రణకు కలిసికట్టుగా సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అర్థ శాస్త్ర అధ్యాపకులు బాబూరావు విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 3. World Paper Bag Day:




## ప్రపంచ పేపర్ బ్యాగ్ డే

**ఉలవపాడు, జులై 12, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉలవపాడులోని జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పేపర్ బ్యాగ్ డేని మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మి సుధారాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల నేడు పర్యావరణం విషతుల్యమై అనేక జీవులు ప్రాణాంతక వ్యాధులకు లోనై అంతరించిపోతున్నాయని ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తూ పేపర్ బ్యాగ్‌ల వాడకాన్ని అలవర్చుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇకోక్లబ్ కన్వీనర్ రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ డిసుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ
కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ జి.సాయి సురేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సి.మానిక్యరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోవిడ్ 19 వ్యాక్సినేషన్ బూస్టర్ డోస్ వేయించుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు.







ఉలవపాడు జూలై 21 జ్యోతి న్యూస్ డైలీ. మండల పరిధిలోని ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన గురువారం నాడు కోవిడ్ 19 వ్యాక్సినేషన్ బూస్టర్ డోస్ గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య కార్యకర్తల పర్యవేక్షణలో విద్యార్థులకు కళాశాల సిబ్బందికి బూస్టర్ డోస్ టీకాలు వేశారు. ఈ డోస్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది. మరియు విద్యార్థినీ విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




**4.**

# కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళు లర్పించిన జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





ఉలవపాడు జూలై 26 జ్యోతి న్యూస్ డైలీ.మండల పరిధిలోని ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1999 మే నెలలో జరిగిన కార్గిల్ యుద్ధం దాదాపు 60 రోజులపాటూ జరిగిందని, పాకిస్థాన్ ముష్కరులను అంతమొందించే క్రమంలో దాదాపు 527 మంది మన సైనికులు అమరులయ్యారని ఆమె తెలిపారు. మన దేశ రక్షణ కోసం అమరులైన సైనికుల త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని విద్యార్థి విద్యార్థినులకు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.



**5.**

# అబ్దుల్ కలాం వర్ధంతి వేడుక




**ఉలవపాడు, జూలై 27, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉలవపాడులోని జీవీ ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ , బౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి, భారత రత్న అబ్దుల్ కలాం వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీసుధారాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవిత విశేషాలు వివరిస్తూ అంచెలంచెలుగా ఎదిగి అత్యున్నత పదవిని అధిరోహించిన తీరు వివరించారు. భౌతిక శాస్త్రం అధ్యాపకులు త్రినాధ్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో కలాం కృషిని వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, తెలుగు అధ్యాపకులు వై.సుధాకర్‌బాబు మాట్లాడుతూ అబ్దుల్ కలాం అధ్యాపక వృత్తిపై గల మమకారాన్ని, విద్యార్థులపై గల ప్రేమాభిమానాలను వివరించి కలాం చెప్పిక కలలు కనండి వాటి సాకారానికి నిరంతరం శ్రమించండి అనే నినాదాన్ని స్మరిస్తూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని, మహానీయులను నిరంతరం సర్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

**6.**

# విద్యార్థులు పరిశోధన వైపు దృష్టి సారించాలి

## ● ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ మాణిక్యారావు

బాపట్ల టౌన్, జూలై 21: విద్యార్థులు పరిశోధన వైపు దృష్టి సారించాలని బాప ట్ల జిల్లా ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ మాణిక్యారావు అన్నారు. గురువారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు ఇంట రన్‌షిప్, ప్రాజెక్టు వర్క్‌లపై కల్పించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ జాతీయ నూతన విద్యావిధానంలో భాగంగా యూజీసీ నిబంధనల మేరకు డిగ్రీ చదివే విద్యార్థులు పరిశ్రమలలో యాజమాన్యాలపై కళాశాలలో ఒప్పందం ఏదుర్చుకొని ఇంటరన్‌షిప్‌ను విద్యార్థులు చేయటం వలన ఉద్యోగవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. వివిధ అంశాలపై విద్యార్థులు విశ్లేషణాత్మకంగా పరిశోధన చేసి ప్రాజెక్టులను తయారుచేయటం వలన ప్రతి పాఠ్యాంశంపై సమగ్ర అవగాహన విద్యార్థులకు ఏర్పడుతుందన్నారు. ఇంజనీరింగ్ అండ్ ఫార్మశీ కోర్సు లకు ధీటుగా నూతన జాతీయ విద్యావిధానంలో డిగ్రీ కోర్సులు చదివే విద్యార్థులకు మరింత ప్రాధాన్యం పెరిగి సులభంగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.చిన్నమ్మాయి, అధ్యాకులు పిచ్చయ్య, అడే జోత్స్న, వెంకటేశ్వరరెడ్డి, అరుణకుమారి, ఇర్మియా, విద్యార్థులు పాల్గొన్నారు.

**7.**

# విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించిన జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

ఉలవపాడు ఆగస్టు 2 (కానుక ప్రతినిధి)మండల పరిధిలోని ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మరియు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహొత్సవ్ లో భాగంగా మన జాతీయ జెండా రూప శిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మి సుధారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య జీవిత విశేషాలు వివరించారు. వెంకయ్య జీవితం ఎంతో ఆదర్శ ప్రాయమైనదని, నిత్య కృషీవలుడని, జాతీయ జెండా రూపకల్పనలో ఆయన కృషిని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దేశ భక్తి గీతాల పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో బి.ఏ ప్రథమ సంవత్సరం విద్యార్థి అఖిల్ రేవంత్ ప్రథమ బహుమతి, బి.ఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి సందీప్ ద్వితీయ బహుమతి, బి.కాం మొదటి సంవత్సరం విద్యార్థి బాలయోగి తృతీయ బహుమతిని పొందారు. ఈకార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

